www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 23 -12 - 2024 | సంపుటి : 21 | సంచిక : 96 | పేజీలు : 12 + 12, వెల : రూ. 7/-

Published from , Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

వేగంగా పావులు కదపడంలో

## నారా దేవాన్ష్ ప్రపంచ రికార్డు

మరో 2 రికార్డులు కూడా దేవాన్ష్ సొంతం • దేవాన్ష్ మెరుగువేగాన్ని కళ్లారా చూశాను : లోకేష్



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ తనయుడు నారా దేవాన్ష్ చెస్ లో ప్రపంచ రికార్డు సాధించాడు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (లండన్)... వేగవంతమైన చెస్ కదలికలను అమలు చేయడంలో దేవాంశ్ సాధించిన విజయాన్ని గుర్తించింది. ఈ విజయానికి గుర్తుగా దేవాంశ్‌కు సంస్థ సర్టిఫికెట్‌ను అందజేసింది. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రకారం, దేవాన్ష్ 175 పజిల్స్ పూర్తి చేస్తూ "వేగవంతమైన చెక్‌మేట్ సాల్వర్"గా రాణించాడు.

### కిటకిటలాడిన రహదారులు

## మార్కెట్‌కు క్రిస్మస్ కళ



**విశాఖపట్నం :** క్రిస్మస్ పండగ షాపింగ్‌తో నగరంలోని ప్రధాన ప్రాంతాలు ఆదివారం రద్దీని సంతరించుకున్నాయి. డాబాగార్డెన్స్, ద్వారకానగర్, జగదాంబ తదితర ప్రాంతాల్లోని వస్త్ర దుకాణాలు, షాపింగ్ మాల్స్ కిటకిటలాడాయి. సాయంత్రం ఐదు నుంచి రాత్రి పది గంటల వరకు ప్రధాన రహదారులు, మాల్స్ కిక్కిరిసిపోయాయి. మరో రెండు రోజులు ఇదే రద్దీ కొనసాగుతుందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. మరో వైపు కీలక ప్రాంతాలు, కూడళ్లలో ట్రాఫిక్‌కు అంతారయం ఏర్పడింది. జగదాంబ, డాబాగార్డెన్స్, వీఐపీరోడ్డు, ద్వారకానగర్ ప్రాంతాల్లో వాహనాలు బారులు తీరాయి. బీచ్‌కు సందర్శకులు పోటెత్తారు.

ఆధ్యాత్మిక, పర్యావరణ వారసత్వ పరిరక్షణకు

## ప్రాధాన్యత

తిరుమల పవిత్రత కాపాడుతూ, భక్తులకు మరిన్నీ సేవలు అందించేందుకు ప్రణాళిక : టీటీడీ ఈవో



**తిరుమల:** తిరుమలలో ఆధ్యాత్మిక, పర్యావరణ, వారసత్వ పరిరక్షణకు ప్రాధాన్యత, సామాన్య భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేం దుకు టీటీడీ కసరత్తు చేస్తుందని టీటీడీ ఈవో జె శ్యామ లరావు తెలిపారు. గత ఆరు నెలలుగా టీటీడీ చేపట్టిన కార్యక్రమాలతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ 2047 ను దృష్టిలో పెట్టుకుని ఆధునిక కార్యాచర ణతో ముందుకు వెళుతున్నామని ప్రకటించారు. ఆదివారం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో మీడియాతో సమావేశంలో మాట్లాడారు.

2

రాయలసీమ ద్రోహి

## జగన్

- వైసీపీ పాలనలో నీటిపారుదల ప్రాజెక్టులు నిర్వీర్యం
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



**కొండాపురం:** జగన్ రాయలసీమ ద్రోహి అని, గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నీటిపారుదల ప్రాజెక్టులు విధ్వంసానికి గురయ్యాయని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. కనీసం ప్రాజెక్టుల గేట్లు కూడా మరమ్మతులకు నోచుకోలేదని, రాయలసీమ బిడ్డను అని చెప్పుకునే జగన్ సీమ ప్రాంతాన్ని మోసం చేశారని విమర్శించారు. ఆదివారం కడప జిల్లా కొండాపురం మండలంలోని గండికోట ప్రాజెక్టును ఆయన సందర్శించారు.

2

మోదీకి కువైట్ అత్యున్నత

## పురస్కారం

'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్'తో సత్కరించిన కువైట్



భద్రతను తగ్గించుకున్న

# చంద్రబాబు...

### ముఖ్యమంత్రి భద్రత కోసం డ్రోన్లు





**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు భద్రతలో మార్పులు చేశారు. తన భద్రత పేరుతో ప్రజలకు, కార్యకర్తలకు దూరం చేయొద్దని గతంలోనే వ్యాఖ్యల. ఈ మేరకు సీఎం చంద్రబాబు జిల్లాల పర్యటనల్లో తనకు భద్రత కల్పించే అంశంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో భద్రత కుదింపు.. చంద్రబాబు ఉండవల్లి నివాసంలో డ్రోన్‌తో భద్రత పర్యవేక్షణ చేస్తున్నారు.. ఈ మేరకు తన భద్రతను తగ్గించుకున్న చంద్రబాబు.

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు భద్రతను తగ్గించుకున్నారు. అదేంటి ఎవరైనా భద్రతను పెంచుకుంటారు కదా.. తగ్గించుకోవడం అనుకుంటున్నారా. ఈ నిర్ణయం వెనుక ఓ మంచి కారణమే ఉంది. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచి చంద్రబాబు భ్రదత పేరుతో ప్రజల్ని ఇబ్బంది పెట్టొద్దని పదే, పదే చెబుతున్నారు. తిరుమల వెళ్లిన సమయంలో భద్రత పేరుతో పరదాలు కట్టగా.. వెంటనే తొలగించమని చెప్పారు. ఆ తర్వాత కూడా తన కోసం గంటల తరబడి ట్రాఫిక్‌ను ఆపొద్దని సూచించారు. తనను ప్రజలుకు, కార్యకర్తలకు దూరం చేసేలా సెక్యూరిటీ ఉండకూడదని ఆదేశించారు. కానీ నిఘా విభాగం, సెక్యూరిటీ వింగ్ మాత్రం ప్రోటోకాల్ ఉంటుంది కాబట్టి తప్పదంటున్నారు. ఈ క్రమంలో

2

మూడు పేర్లు..

## ముగ్గురు భార్యలు!

- 'మృతదేహం పార్శిల్' కేసులో కొత్త కోణం
- శ్రీధర్‌వర్మను సూత్రధారిగా తేల్చిన పోలీసులు



**భీమవరం:** పశ్చిమ గోదావరి జిల్లా ఉండి మండలం యండగండి గ్రామంలో మృతదేహం పార్శిల్ కేసు పోలీసులకు సవాల్‌గా మారింది. ఈ కేసులో కొత్త కోణం తెరమీదికి వచ్చింది. ప్రధాన నిందితుడిగా అనుమానిస్తున్న శ్రీధర్ వర్మకు ఏకంగా మూడు పేర్లు.. ముగ్గురు భార్యలు ఉన్నట్టు తెలిసింది. కృష్ణా జిల్లా మల్లంపూడి గ్రామానికి చెందిన తిరుమాని సుధీర్ వర్మకు ముందుగా కాళ్ల మండలం ఎస్సీ బోస్ కాలనీ ఇస్కులంక గ్రామానికి చెందిన మహిళతో వివాహమైంది. వీరికి ఇద్దరు ఆడ పిల్లలు. సుధీర్ వర్మ తన పేరును

➢ మిగతా 2వ పేజిలో..

## అంతరిక్షంలో పంటల సాగు!

ఈ నెలాఖరులో 'పీఎస్ఎల్‌వీ-సీ60' మిషన్



**న్యూఢిల్లీ:** విత్తనాలు మొలకెత్తటం అంతరిక్షంలో ఎలా ఉంటుందో అధ్యయనం చేసేందుకు 'ఇస్రో' సరికొత్త ప్రయోగానికి సిద్ధమవుతున్నది. క్లోజ్డ్ బాక్స్ వాతావరణంలో విత్తనాల అంకురోత్పత్తి (మొలకెత్తటం), రెండు ఆకుల దశ వరకు మొక్కల పోషణ

➢ మిగతా 2వ పేజిలో..

ఏపీలో రైతులకు

## ప్రభుత్వం బిగ్ రిలీఫ్

- ఏపీలో రైతు బీమాపై కీలక నిర్ణయం
- మామడి పంటకు బీమా పొడిగింపు
- ఈ నెలాఖరు వరకు గడువు ఇచ్చారు



## చార్జీల భారం మోపిన కూటమి ప్రభుత్వం

ప్రజలపై రూ. 15,485 కోట్లు విద్యుత్ భారం వేసిన చంద్రబాబు : వైసీపీ మాజీ మంత్రులు

**అమరావతి :** ఏపీలో మున్నెన్నడు లేని విధంగా చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ప్రజలపై రూ. 15,485 కోట్లు భారం వేసిందని వైసీపీ మాజీ మంత్రులు ఆరోపించారు. ఈనెల 27న కరెంట్ చార్జీలకు వ్యతిరేకంగా వైసీపీ నిర్వహిస్తున్న పోరుబాట పోస్టర్‌ను తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు మేరుగ నాగార్జున, జోగి రమేష్, వెల్లంపల్లి శ్రీనివాస్‌రావు మీడియాతో మాట్లాడారు.

➢ మిగతా 2వ పేజిలో..



బాల్య వివాహాలపై

## కేసులు

- 400 మందికిపైగా అరెస్ట్

**గౌహతి:** బాల్య వివాహాలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. రాత్రి వేళ ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. 400 మందికిపైగా అరెస్ట్ చేశారు. బీజేపీ పాలిత అస్సాంలో ఈ సంఘటన జరిగింది. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఆ రాష్ట్రంలో కేసులు నమోదు చేస్తున్నారు. మూడో విడతలో భాగంగా 335 కేసులు నమోదు చేశారు. శనివారం అర్ధరాత్రి వేళ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఈ కేసులకు సంబంధించి 416 మందిని అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన వారిని ఆదివారం కోర్టులో

➢ మిగతా 2వ పేజిలో..

